మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 26-08-2025 | సంపుటి : 14 | సంచిక :81 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 26-08-2025 | Volume :14 | Issue:81 | Pages:8 | Cost : 3 |

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## క్రిమినల్స్‌ను పార్టీలోకి చేర్చుకున్న వారికి ఎన్నేళ్లు జైలు పడాలి?





న్యూఢిల్లీ: తీవ్రమైన నేరాలతో అరెస్టయి 30 రోజుల పాటు జైలులో ఉన్న ప్రధాని, సీఎం, మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు ఉద్దేశించి పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ (%ూతీజఱఅస ఖవయతీఱఖఁశ్రీ%) ఘాటుగా స్పందించారు. కుంభకోణాల్లో చిక్కుకున్న నేతలను బీజేపీలోకి చేర్చుకోవడాన్ని ప్రశ్నించారు. నేరస్థులను పార్టీలోకి తీసుకుని వారిని సీఎంలుగా, ప్రధానులుగా చేసిన వారికి ఎన్నేళ్లు జైలుశిక్ష పడాలని నిలదీశారు.ప్రత్యర్థి పార్టీల్లోని ఫిరాయింపుదారులను బీజేపీలోకి తీసుకోవడాన్ని కేజ్రీవాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శించారు. వీరిలో ఎక్కువ మంది తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న వారేనని అన్నారు. "తీవ్రమైన నేరాలున్న నేతలను పార్టీలోకి తీసుకుని, వారిపై ఉన్న కేసులు ఎత్తివేస్తున్నారు. వారిని మంత్రులుగా, ఉప ముఖ్యమంత్రులుగా లేదా ముఖ్యమంత్రులను చేస్తున్నారు. అందుకు ప్రధానమంత్రి కానీ, మంత్రి కానీ రాజీనామా చేస్తారా?" అని ప్రశ్నించారు. ఒక వ్యక్తిని తప్పుడు కేసులో ఇరికించి, ఆ తర్వాత అతను నిర్దోషిగా విడుదలైతే పరిస్థితి ఏమిటని అడిగారు. తప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రికి ఎన్నేళ్ల జైలు పడాలని కేజ్రీవాల్ ప్రశ్నించారు.హోం మంత్రి అమిత్‌షా ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును సమర్థించారు. రాజకీయాల్లో నైతికత అవసరమన్నారు. తీవ్రమైన కేసులో జైలులో ఉన్న ప్రధాని, ముఖ్యమంత్రి, మంత్రి అక్కడి నుంచే పనిచేసేందుకు అనుమతిద్దామా? అని ప్రశ్నించారు. చిన్న చిన్న నేరాలలో పాలు

2లో

# ఓయూ కు మళ్లీ వస్తా...

## ఏఐ టెక్నాలజీతో మళ్లీ వీడియోలు క్రియేట్ చేసారు



ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) తెలంగాణకు ప్రత్యామ్నాయ పదమని.. 4 కోట్ల తెలంగాణ వాసుల గళం ఉస్మానియా అని.. సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.. నిజాంకు వ్యతిరేకంగా పీవీ నరసింహారావు.. ఓయూ గడ్డమీద నుంచే ధిక్కారస్వరం వినిపించారన్నారు. పీవీ నరసింహారావు, మర్రి చెన్నారెడ్డి, జైపాల్ రెడ్డి, జార్జిరెడ్డి, గద్దర్‌లను తెలంగాణకు అందించిన విశ్వవిద్యాలయం ఓయూ అంటూ సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.. తెలంగాణ సమాజానికి సమస్య వచ్చినా సంక్షోభం వచ్చినా చర్చ ఇక్కడే జరుగుతుంది.. తెలంగాణలో సమస్య ఏదైనా ఉద్యమం ఇక్కడే మొదలవుతుందన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఓయూలో కొత్త హాస్టల్ భవనాలను ప్రారంభించారు. గిరిజన విద్యార్థుల కోసం మరో రెండు హాస్టళ్లకు శంకుస్థాపన చేశారు. సీఎం రీసెర్చ్ ఫెలోషిప్ పథకాన్ని కూడా రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. అనంతరం ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులనుద్దేశించి సీఎం ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ పోరాటం నేర్పిందని.. 4 కోట్ల తెలంగాణ వాసుల గళం ఉస్మానియా అన్నారు. జార్జిరెడ్డి, శ్రీకాంతాచారి, వేణుగోపాలరెడ్డి వంటివారు ఉద్యమంలో అమరులయ్యారంటూ పేర్కొన్నారు. అలాంటి ఓయూను కాలగర్భంలో కలిపేయాలని కుట్ర జరిగిందని.. ఓయూ అభివృద్ధికి మళ్లీ తాను సీఎం అయ్యాక బాటలు వేశానని సీఎం రేవంత్ అన్నారు. 108 ఏళ్ల యూనివర్శిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు.

తాను మళ్లీ డిసెంబర్‌లో ఉస్మానియా యూనివర్సిటీకి వస్తానని.. అప్పుడు ఒక్క పోలీస్‌ను కూడా పెట్టకండి అంటూ సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఓయూ ఆర్ట్స్ కాలేజీ దగ్గరే సెక్యూరిటీ లేకుండా మీటింగ్ పెడతా.. అప్పుడు విద్యార్థులు నిరసన తెలిపినా నేను ఏమీ అనను అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పే చిత్తశుద్ధి ఉందన్నారు. "నేను మళ్లీ ఓయూకు వస్తా.. ఆర్ట్స్ కాలేజ్ ముందు మీటింగ్ పెడతా.. ఆరోజు ఒక్క పోలీస్ కూడా ఉండొద్దు.. ఎవరి అభిప్రాయం వాళ్లు చెప్పొచ్చు.. ఆరోజు ఒక్క పోలీస్ కూడా క్యాంపస్‌లో ఉండరు.. డిసెంబర్‌లో ఆర్ట్స్ కాలేజ్ దగ్గర మీటింగ్ పెట్టండి.. అదేరోజు అక్కడికక్కడే జీవోలు ఇస్తా.. ఓయూకు ఏం కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా" అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీ వివాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి

సెంట్రల్ యూనివర్సిటీ వివాదంపై రేవంత్ రెడ్డి మరోసారి స్పందించారు.. సెంట్రల్ యూనివర్సిటీలో ఏనుగులు, సింహాలు ఉన్నాయని.. ఏఐ టెక్నాలజీతో వీడియో క్రియేట్ చేశారన్నారు.. ఏనుగులు, మానవ మృగాలు ఫామ్‌హౌస్‌లలో ఉన్నాయి.. ముందు వాటిని బంధించాలి అంటూ పేర్కొన్నారు.

ప్రొ.కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిపై కుట్ర చేశారు..

ప్రొ.కోదండరామ్ %మీాజ% పదవిపై కుట్ర చేశారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీ వరకు వెళ్లి కోదండరామ్‌పై కుట్రలు చేశారు.. 15రోజుల్లో %మీాజ%గా కోదండరామ్‌ను పంపిస్తా అంటూ పేర్కొన్నారు.

నా దగ్గర పంచడానికి భూములు లేవు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు.. ఖజానా లేదు.. అగ్రికల్చర్ సీలింగ్ యాక్ట్ పెట్టి గుంజుకోవడానికి భూములు లేవంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మిమ్మల్ని ధనవంతులను చేయడానికి నా దగ్గర ఏం లేవు.. మీకు ఇవ్వగలిగేది నాణ్యమైన విద్య మాత్రమే.. మీరు బాగా చదువుకోండి, ధనవంతులు అవ్వండి.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్థిపై లాఠీ పడితే..

### తెలంగాణ సమాజం ఊరుకోదు



హైదరాబాద్, ఆగస్టు 25: ఉస్మానియా యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల ముందస్తు అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ఖండించారు. ఇది అప్రజాస్వామికమని. పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక్క విద్యార్థిపై పోలీసులు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్నిహెచ్చరించారు. అందుకేనా.. విద్య,హోమ్

2లో

## మోదీ ప్రభుత్వం ఓటు హక్కును హరిస్తోంది..

# మీనాక్షి నటరాజన్ ధ్వజం



వరంగల్, ఆగస్టు25 బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం ఓటు హక్కును హరిస్తోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని ఉద్ఘాటించారు. బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ధర్నా చేశారని గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా రిజర్వేషన్లపై పోరాడారని చెప్పుకొచ్చారు. వరంగల్ జిల్లాకు ఇవాళ (సోమవారం) జనహిత పాదయాత్ర చేరుకుంది. ఇల్లంద నుంచి వర్ధన్నపేట వరకు జనహిత పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రలో మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. రాష్ట్రపతి అభ్యర్థిగా ఉన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డిని కూడా అమిత్ షా, బీజేపీ నేతలు విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. జనహిత పాదయాత్రలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు ఎలా అందుతున్నాయో తెలుసుకున్నామని వెల్లడించారు. తమ ప్రభుత్వ పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. ఓటు చోరీపై రాహుల్ గాంధీ ఉద్యమిస్తున్నారని నొక్కిచెప్పారు. ఓటు వేయడం మన హక్కు..కానీ ఆ హక్కును హరిస్తే ఏం చేయాలని ప్రశ్నించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా నుంచి ఓట్లు గల్లంతు ఎందుకయ్యాయని కేంద్రాన్ని నిలదీశారు. రాహుల్‌గాంధీ ఎక్కడకు వెళ్లిన తెలంగాణ మోడల్ గురించే మాట్లాడుతున్నారని మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు.డీకే అరుణకు మహేష్ కుమార్ గౌడ్ కౌంటర్

జనహిత పాదయాత్రలో ఏబీఎన్‌తో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. డీకే అరుణకు మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం తమ చేతుల్లో లేదని చెప్పుకొచ్చారు. దొంగ ఓట్లపై తామేలా లెక్కలు తేలుస్తామని ప్రశ్నించారు. బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉ

2లో

## రాష్ట్ర రైతాంగానికి మంత్రి తుమ్మల బహిరంగ లేఖ..



హైదరాబాద్, ఆగస్టు 25: తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన.మంత్రి తన లేఖలో ఇంకా ఏమన్నారో ఓసారి చూద్దాం..

'కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. %=ఖీజూ% లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా

2లో

# రాజయ్య సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, ఆగస్టు25 స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ మంత్రి తాటికొండ రాజయ్య మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరి సచ్చిన పాము అని.. అయినా తోక ఆడిస్తూనే ఉన్నారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఉందని ఉద్ఘాటించారు. స్టేషన్

2లో

# దుకాణాల బయట స్వదేశీ బోర్డులు



అహ్మదాబాద్: రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా భారత్ దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్ ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి 'స్వదేశీ' ఆవశ్యకతను ప్రస్తావించారు. వ్యాపారులు తమ దుకాణాల బయట పెద్ద పెద్ద బోర్డులు పెట్టాలని, స్వదేశీ వస్తువులు అమ్మాలని సూచించారు. వరుస పండుగల సీజన్‌ను వస్తుండటాన్ని ప్రస్తావిస్తూ మోదీ ఈ సూచనలు చేశారు. అహ్మదాబాద్‌లో

2లో

## క్రిమినల్స్‌ను పార్టీలోకి చేర్చుకున్న వారికి ఎన్నేళ్లు జైలు పడాలి?

ఎదుర్కొంటున్న మంత్రులకు ముసాయిదా చట్టం వర్తించదని అన్నారు. అవినీతి లేదా ఇతర ఆరోపణలపై ఐదేళ్లకు పైగా జైలు పడిన వారు అక్కడి నుంచే పాలన సాగించడం సరైనదే అవుతుందా? అని నిలదీశారు. ఆ ఆలోచనను తాను, తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచే పాలన సాగించడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ, అలా జరగకపోయి ఉంటే ఇప్పుడు బిల్లు వచ్చేది కాదని అమిత్‌షా వ్యాఖ్యానించారు

## మోదీ ప్రభుత్వం ఓటు హక్కును హరిస్తోంది.. మీనాక్షి నటరాజన్ ధ్వజం

ందని.. మీరే లెక్కలు తేల్చాలని సవాల్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ముమ్మాటికీ బీసీ కాదని ఆరోపించారు. బీసీల కోసం మాట్లాడని ఆయన బీసీ ఎలా అవుతారని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.

ఓట్ చోరీ ద్వారానే ఎంపీలు గెలిచారు: మంత్రి కొండా సురేఖ

ఓట్ చోరీ ద్వారానే తెలంగాణలో బీజేపీ ఏడు ఎంపీ స్థానాలు గెలిచిందని.. దీనిపై విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి కొండా సురేఖ డిమాండ్ చేశారు. బీజేపీ ప్రజల ఆదరణ కోల్పోయిందని ఆరోపించారు. అధికారంలో ఉన్న పార్టీ పాదయాత్ర చేయడం అరుదని చెప్పుకొచ్చారు. ఇది ఎప్పుడూ జరగలేదని, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే అది సాధ్యమని ఉద్ఘాటించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు కాంగ్రెస్ గెలవాలంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. అయితే, జనహిత పాదయాత్రలో మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ నేతలు డ్యాన్స్ చేశారు.

సంక్షేమ, అభివృద్ధి పథకాలు తెలుసుకోవడానికి పాదయాత్ర: వేం నరేందర్ రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను తెలుసుకునేందుకే ఈ పాదయాత్ర చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలిపారు. రైతులకు రూ.70వేల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం తమదని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను గర్వంగా చెప్పుకునేందుకే ఈ పాదయాత్ర చేస్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వేం నరేందర్ రెడ్డి సూచించారు.

యూరియా కొరత సృష్టిస్తున్నారు: యశస్వినిరెడ్డి

కొన్ని చోట్ల సొసైటీ డైరెక్టర్లుగా ఉన్న బీఆర్ఎస్ నేతలు కావాలనే యూరియా కొరత సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి విమర్శించారు. నిన్న రాయపర్తిలో సొసైటీ డైరెక్టర్‌గా ఉన్న బీఆర్ఎస్ నేత ఇంట్లో యూరియా అక్రమంగా నిల్వ ఉంచారని ఆరోపించారు. వారిపై పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. రైతులు బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మొద్దని యశస్వినిరెడ్డి సూచించారు.

ఒక్కటైన కాంగ్రెస్ నేతలు

జనహిత పాదయాత్రలో విభేదాలు వీడి కాంగ్రెస్ నేతలు ఒక్కటయ్యారు. జనహిత పాదయాత్రలో ఒకే వేదికపై కొండా దంపతులు, ఎమ్మెల్యేలు ఆసీనులయ్యారు. కొంత కాలం నుంచి కొండా దంపతులు, ఎమ్మెల్యేల మధ్య విభేదాలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, వేం నరేందర్ రెడ్డిని వేదికపైకి కొండా మురళీ ఆహ్వానించారు.

పాదయాత్రకు దూరంగా కడియం శ్రీహరి

కాంగ్రెస్ జనహిత పాదయాత్రకు దూరంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశం కోర్టులో ఉండటంతో కాంగ్రెస్ పాదయాత్రకు కడియం శ్రీహరి హాజరు కాలేదు. కడియం గైర్హాజరుపై మీటింగ్‌లో చర్చ జరిగింది.

## దుకాణాల బయట స్వదేశీ బోర్డులు

సోమవారంనాడు జరిగిన సభలో ప్రధాని మాట్లాడుతూ, నవరాత్రి, విజయ దశమి (దసరా), ధన త్రయోదశి, దీపావళి వంటి వరుస పండుగలు మన ముందున్నాయని అన్నారు. 'పండుగలు మన సంప్రదాయ చిహ్నాలు. స్వయం సమృద్ధితో పండుగలు నిర్వహించుకోవాలి' అని ప్రధాని సూచించారు. మనం ఏమి కొనుగోలు చేసినా, ఎక్కడ కొనుగోలు చేసినా 'మేడ్ ఇన్ ఇండియా' వస్తువులను కొనడం, కచ్చితంగా అవి దేశవాళీ వస్తువులయ్యే చూసుకోవడం మన జీవితంలో ఒక భాగం కావాలి' అని ప్రధాని అన్నారు. అమ్మకందారులు గర్వంగా నేను స్వదేశీ వస్తువులు అమ్ముతున్నానని బోర్డులు ప్రదర్శించాలని సూచించారు.ప్రధాన మంత్రి గత పదకొండేళ్లుగా 'వోకల్ ఫల్ లోకల్', మేక్ ఇన్ ఇండియా'కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ అమలు చేస్తున్న టారిఫ్‌ల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య ఆందోళనలు తలెత్తుతున్న క్రమంలో స్వదేశీకి ప్రధాని పెద్దపీట వేస్తున్నారు. స్వదేశీ వస్తువులను ప్రమోట్ చేయడంలోనే దేశానికి నిజమైన సేవ ఉందని 'మన్ కీ బాత్' రేడియో షోలోనూ ప్రధాని ఇటీవల బలంగా చెప్పారు.

## రాజయ్య సంచలన వ్యాఖ్యలు

ఘన్‌పూర్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కడియం శ్రీహరి తానే స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. ఇవాళ(సోమవారం) తెలంగాణ భవన్‌లో తాటికొండ రాజయ్య మీడియాతో మాట్లాడారు. కడియం మాటలను సాక్ష్యంగా తీసుకుని ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని సూచించారు. ప్రజల నుంచి వ్యతిరేకత తట్టుకోలేకనే.. కడియం అప్రూవర్‌గా మారారని సెటైర్లు గుప్పించారు. కడియంకు ఘన్‌పూర్ అభివృద్ధి ఇప్పుడు గుర్తొచ్చిందా? అని ప్రశ్నించారు. కడియంకు తన అభివృద్ధి తప్పా.. ఘన్‌పూర్ అభివృద్ధితో పనిలేదని విమర్శించారు. ఘన్‌పూర్‌లో కడియం మార్క్ ఎక్కడా కనిపించదని ఆరోపించారు తాటికొండ రాజయ్య. కడియం తనకు తాను రాజకీయ సమాధి కట్టుకున్నారని ఎద్దేవా చేశారు. బిడ్డను రాజకీయ వారసురాలని చేసుకోవటమే కడియం మార్క్ అని విమర్శించారు. కడియం శ్రీహరి అవినీతి తిమింగలమని.. బినామీల పేరుతో కోట్లు వెనకేసుకున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఫిరాయింపుల బరిలో కడియం ముందు వరుసలో ఉన్నారని ఆక్షేపించారు. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై ఉందని.. లేకపోతే కోర్టు ధిక్కారణ కింద కోర్టుకు పోవాల్సి ఉంటుందని తాటికొండ రాజయ్య పేర్కొన్నారు.

## పదవ తరగతి సర్టిఫికెట్లు దొరికిన వాళ్ళు ఫోన్ చేయగలరు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన గనుపాక జస్వంత్ గత వారం క్రితం కోలుకొండ నుండి జనగాం కు బైక్ పై వస్తుండగా పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్లు పోవడం జరిగింది. ఇట్టి సర్టిఫికెట్లు దొరికిన వాళ్లు సెల్ 9912923816 నెంబర్ కు ఫోన్ చేయగలరని ఆయన తండ్రి పరశు రాములు విన్నవించుకున్నారు.

## విద్యార్థిపై లాఠీ పడితే.. తెలంగాణ సమాజం ఊరుకోదు

శాఖలను మీ వద్ద పెట్టుకున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రశ్నించారు. ఒక్క విద్యార్థులే కాదు.. యావత్ తెలంగాణ సైతం మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తుందని గుర్తు చేశారు. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి సీఎం రేవంత్ రెడ్డి తీసుకు వచ్చారని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు నియామక పత్రాలు ఇవ్వడం.. అలాగే కేసీఆర్ హయాంలో ఉస్మానియా యూనివర్సిటీలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప గత 22 నెలలుగా నువ్వు చేసింది ఏముందంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు నిప్పులు చెరిగారు. జాబ్ క్యాలెండర్‌ను.. జాబ్ లెస్ క్యాలెండర్‌గా చేశారంటూ వ్యంగ్యంగా అన్నారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని చెప్పి మోసం చేశారని.. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని.. అలాగే 22 నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు నిప్పులు చెరిగారు.నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై విరుచుకు పడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్ల దీస్తున్నావన్నారు.

గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరన్నారు. ఇనుప కంచెలు, బ్యారికేడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరని స్పష్టం చేశారు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరని చెప్పారు.

ఉస్మానియా విద్యార్థిలు, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తారన్నారు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తారని స్పష్టం చేశారు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు హరీష్ రావు తెలిపారు.

అయితే సోమవారం ఉస్మానియా యూనివర్సిటీలో పలు భవనాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అలాగే యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆందోళనకు దిగే అవకాశముందని పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీంతో యూనవర్సిటీలో భారీగా విద్యార్థులు, నిరుద్యోగులకు పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తన ఎక్స్ ఖాతా వేదికగా పై విధంగా స్పందించారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై బిజెపిలో చేరిన నాయకులు యువకులు

-ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో

-పార్టీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ ఈటల రాజేందర్





**ఉప్పల్, ఆగస్టు 25 ( నమస్తే హైదరాబాద్ ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై దేశ భద్రత, అభివృద్ధి కేవలం బిజెపి తోనే సాధ్యమని ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ న్యూశాంతి నగర్ , సత్యనగర్ , గాంధీనగర్ లకు చెందిన పలువురు నాయకులకు, యువకులకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ లోకి చేరిన వారు మొగిలిపాక అరుణ్ ,అనబోయిన రాజేందర్ , సేనిగారం అభిరాం , పుట్టల రవితేజ , అనబోయిన సాయి , నాగరాజ్ వారి అనుచరులు 54 మందియువకులు భారతీయ జనతా పార్టీ లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పా రెడ్డి, సీనియర్ నాయకులు షామీర్ పేట ధర్మారెడ్డి , డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ , ఉపాధ్యాక్షులు భవిష్ ప్రసాద్, సీనియర్ నాయకులు జూలూరి శ్రీధర్ గుప్తా , డివిజన్ కోశాధికారి దువ్వాల రమేశ్ , అంజి రెడ్డి , ఆడెపు రమేష్ , వెంకట్ , నవీన్ , జైరాం , నిశాంత్ , ఉదయ్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చెరువు కొలనును వెంటనే అందుబాటులోకి తేవాలి: అధికారులకు సూచించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 25 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని కొలనును వెంటనే అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

కొలనును శుభ్రం చేయడంతో పాటు కొత్త నీటితో నింపాలని సూచించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేలా సౌకర్యాలను కల్పించాలన్నారు.

సోమవారం ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి ,మున్సిపల్ అధికారులతో కలిసి కొలనును సందర్శించి చేపట్టాల్సిన పనులను గురించి సూచించారు.ఈ కార్యక్రమంలో డి.ఈ. వెన్నెల గౌడ్ ,ఏ.ఈ. రాజ్ కుమార్, మల్కాజిగిరి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ ,ట్రాఫిక్ సి ఐ నాగరాజు ,శానిటేషన్ డి. ఈ. చందన ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,తెల్కల మెహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,జనగాం రామకృష్ణ,బుసం రఘునాథ్ రెడ్డి,గౌరిగే మహేష్, మంద మురళీకృష్ణ రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, అల్వాలా భాస్కర్,వర్కల మధన్ గౌడ్,తోకట రాజు, బకారం అరుణ్,కాటేపల్లి విజయ్ గుప్తా, సతీష్ గౌడ్, నాగూర్ బాషా,చింతకింది శ్రీనివాస్,మల్లికార్జున,ప్రశాంత్ రెడ్డి,బట్కర్ కుమార్, రంగుల శేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,కార్పోరేటర్ బన్నాల

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కు కృతజ్ఞతలు తెలిపిన రవీందర్ గౌడ్



**ఉప్పల్, ఆగస్టు 25 ( నమస్తే హైదరాబాద్):**అనారోగ్యంతో హాస్పిటల్లో అడ్మిట్ అయిన చిల్కానగర్ నివాసి ఈదనూరు రవీందర్ గౌడ్ కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో హాస్పిటల్ కి ఆయన ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి రవీందర్ గౌడ్ ఇంటికి వెళ్లి వారి యోగ క్షేమాలు తెలుసుకొని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. అనంతరం రవీందర్ గౌడ్ కి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని వారికి ధైర్యం చెబుతూ అభయం ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి కోకొండ జగన్, చర్యల శ్రీనివాస్, అశోక్ చారి, హమీద్, ఎండి షఫీ, సకినాల ప్రసాద్, నర్సింగ్ నేత కుమార్, శ్యామ్,బాలు, సకినాల చందు,హమీద్,ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి దంపతులు



**ఉప్పల్, ఆగష్టు 25 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సోమవారం సూభాష్ రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,బోపన్నపల్లి సుధాకర్ రెడ్డి,కంది ఆగి రెడ్డి,ఆకారపు అరుణ్,తెల్కల మోహన్ రెడ్డి, రమేష్ నాయక్,సల్ల ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిపిఆర్ఓ గా పనిచేసి పదవి విరమణ పొందిన బైరపాక శోభన్ బాబు




**వరంగల్ ,ఆగస్టు 25 (నమస్తే హైదరాబాద్):** వరంగల్ జిల్లా ప్రభుత్వ శాఖ లో గత 40 సంవత్సరాలుగా డిపిఆర్ఓ వరంగల్ ప్రభుత్వ శాఖలో అంకితభావంతో పనిచేసిన శ్రీ బైరపాక శోభన్ బాబు గారు తేదీ 31. 7. 2025న పదవి విరమణ పొందియున్నారు మరియు దేవుని ఆశీర్వాదములతో బేతల్ బాప్తి చర్చ్ నందు ఫెలిస్టేషన్ పొందారు

## జనహిత పాదయాత్రలో పాల్గొన్న రాష్ట్రం మంత్రి కొండా సురేఖ- మురళీధర్ రావు



**హనుమకొండ ఆగస్టు 25 నమస్తే హైదరాబాద్** ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో జరుగుతున్న రెండో విడత జనహిత పాదయాత్రలో రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ-కొండ మురళీధర్ రావు పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ పిసిసి జనహిత పాదయాత్ర నిమిత్తం హనుమకొండ జిల్లా కి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పూలమాలతో ఘన స్వాగతం పలికిన కొండా దంపతులు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజించాలి : ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. వినాయకచవితిని పురస్కరించుకుని సోమవారం వివేకానంద నగర్ లోని తన కార్యలయంలో మట్టి వినాయకుల ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పర్యావరణాన్ని రక్షించుకోవడాన్ని ఒక బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, ఎండి ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,జోగిపేట భాస్కర్, అష్రాఫ్, లక్ష్మణ్ రావు,ఆనంద్, శోభన్, అశోక్ రెడ్డి మరియు కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఓ ఎస్ డి డాక్టర్ జితేందర్ కుమార్ నాయక్ కు మిత్రుల అభినందనలు






**నమస్తే హైదరాబాద్ (తార్నాక):** నూతనంగా ఉస్మానియా యూనివర్సిటీ ఓ ఎస్ డి గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్.జితేందర్ కుమార్ నాయక్ ను వారి బాల్య మిత్రులు పి. గిరి ప్రసాద్, ఎం.స్వామి దాస్ లు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు డాక్టర్ ఎస్ .జితేందర్ కుమార్ నాయక్ ఉస్మానియా యూనివర్సిటీ జూయాలజీ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్, డీన్ , సైన్స్ విభాగపు ప్రొఫెసర్, ఐ యు, గా విధులు నిర్వహించి నూతనంగా ప్రమోషన్ పై ఓ ఎస్ డి బాధ్యతలు చేపట్టారు.ఓఎస్డిగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్. జితేందర్ కుమార్ నాయక్ ను చిన్ననాటి మిత్రులు కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి పూల బోకేలను అందజేశారు. ఎంత ఎదిగిన ఒదిగిపోయే గుణం గల తమ మిత్రుడు ఉన్నత పదవికి చేరుకోవడం ఆనందంగా ఉందని చిన్ననాటి నుండి చదువులతో పాటు తోటి వారిని గౌరవించే సంప్రదాయం కలిగిన వ్యక్తి డాక్టర్ జితేందర్ కుమార్ నాయక్ దని మిత్రులు కొనియాడారు. అనంతరం ఓ ఎస్ డి జితేందర్ కుమార్ నాయక్ వారి మిత్రులు గిరి ప్రసాద్, స్వామిదాస్ లను యూనివర్సిటీ రిజిస్టర్ నరేష్ రెడ్డికి పరిచయం చేశారు.

## అమర్ మోటార్స్ సేల్స్ -సర్వీస్ సెంటర్ ప్రారంభించిన మాజీ మంత్రి మల్లారెడ్డి

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన అమర్ మోటార్స్ సేల్స్ %ద% సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, లేతాకుల మాదవి రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి కలిసి హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీర్జాదిగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు వాహనాల విక్రయం, మరమ్మత్తులు, సేవలు ఒకే దగ్గర లభించటం సంతోషకరమని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలిగే విధంగా సెంటర్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.
అమర్ మోటర్స్ యాజమాన్యం మాట్లాడుతూ, వినియోగదారులకు అత్యాధునిక సదుపాయాలు, నాణ్యమైన సర్వీసులు అందించడమే తమ లక్ష్యమని, స్థానిక కస్టమర్ల నమ్మకాన్ని గెలుచుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు.
కార్యక్రమంలో బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పోచారం మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, చెరుకు పెంటయ్య,జావీద్ ఖాన్, ప్రభు, జిలాని పాషా, యాసారం శ్రీనివాస్, అశోక్, శ్రీకాంత్, శంకర్ రావు,అమర్ పటేల్, మధు, కిరణ్ నాయక్, రాజశేఖర్రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొని యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.




## సత్తా చాటిన మల్లాపూర్, గోకుల్ నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ స్టూడెంట్స్.



**నమస్తే హైదరాబాద్ (మల్లాపూర్):** వివిఎస్ హంటర్ షోటోకన్ కరాటే అసోసియేషన్ వారు నిర్వహించిన 3వ ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ హైదరాబాద్ లోని చింతల్ లో జరిగింది. ఆగస్టు 24వ తేదీన జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మొత్తం 60 ఈవెంట్స్ నిర్వహించగా, టైటిళ్ల కోసం వందలాది మంది విద్యార్థులు పోటీపడ్డారు. ఇందులో మల్లాపూర్, గోకుల్ నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ స్టూడెంట్స్ సత్తా చాటారు. మొత్తం 8 గోల్డ్ మెడల్స్ సాధించి ప్రతిభ చూపారు. వీరిలో నాగ సూరజ్ 3 గోల్డ్ మెడల్స్, హర్ష వర్ధన్ రెడ్డి 3 గోల్డ్ మెడల్స్, శివచరణ్ 1 గోల్డ్ మెడల్, అనిరుద్ 1 గోల్డ్ మెడల్ సాధించారు.
ఈ సందర్భంగా శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ ఆవరణలో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్. తమ విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ ఉందని, చదువుతో పాటు ఆటపాటల్లో ముందుండేలా తాము శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఇలాంటి నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్ లో తమ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించడంలో కరాటే మాస్టర్ ఎం పృథ్వి కుమార్ శిక్షణ, కృషి వెలకట్టలేనిది అన్నారు. ముందు ముందు ఇలాంటి ఎన్నో ఈవెంట్స్ లో పాల్గొంటూ మళ్ళీ మళ్ళీ తమ స్టూడెంట్స్ ఆధిపత్యాన్ని చాటుతారని బలంగా నమ్ముతున్నామని అన్నారు.

## ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా రైతులకు హాని జరగనీయం.. అమెరికా టారిఫ్‌లపై మోదీ

అహ్మదాబాద్: ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా రైతుల ప్రయోజనాలకు భంగం కలగనీయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (%చీుతీవఅంతీు వీశీుఱ%) స్పష్టం చేశారు. చిన్న వ్యాపారులు, రైతులకు ప్రభుత్వం ఎలాంటి హాని జరక్కుండా చూస్తుందని పరోక్షంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ (%ణశీఅఞశ్రీ‌ఎ ఊతీబఎజూ%) విధించిన టారిఫ్‌లను ప్రస్తావిస్తూ ప్రధాని భరోసా ఇచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్‌లు ఈనెల 27 నుంచి అమల్లోకి రానున్నారు. ఈక్రమంలో వాషింగ్టన్ నుంచి ఎదురవుతున్న ఒత్తిళ్లతో ప్రమేయం లేకుండా ఇందుకు అవసరమైన మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోందని మోదీ భరోసా ఇచ్చారు. అహ్మదాబాద్ సోమవారం నాడు పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌తో గుజరాత్ ఎంతో శక్తిని సాధించిందని, దీనికి వెనుక రెండు దశాబ్దాల కఠోర శ్రమ ఉందని చెప్పారు. 'ఈరోజు ప్రపంచంలో ఆర్థిక స్వార్థం ఆధారంగా విధానాలు రూపొందిస్తున్నారు. వాటి నుంచి రక్షించుకునే చర్యలకు భారత్ కట్టుబడి ఉంది. పౌరుల ప్రయోజనాలకే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది' అని మోదీ స్పష్టం చేశారు. దుకాణదారులు, రైతులు, పశువుల పెంపకందారుల ప్రయోజనాలకు ఎలాంటి హామీ జరగనీయమని గాంధీ పుట్టిన నేల నుంచి తాము భరోసా ఇస్తున్నామని చెప్పారు.ఆపరేషన్ సింధూర్‌తో విక్టరీ పహల్గాం ఉగ్రదాడి అనంతరం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయం కావడంపై మాట్లాడుతూ.. ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్న శక్తులు ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్టేదే లేదని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడులకు ఆపరేషన్ సిందూర్‌తో ఎలా ప్రతీకారం తీర్చుకున్నామో యావత్ ప్రపంచం చూసిందని చెప్పారు. కేవలం 22 నిమిషాల్లో ఉగ్రవాదులను మట్టుబెట్టామని, వందలాది కిలోమీటర్లు లోపలకు చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాద కేంద్రాలను నేలమట్టం చేశామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ మన సైనిక శక్తికి ప్రతీకని అన్నారు. గుజరాత్ గడ్డపై ఇద్దరు మోహనులు ఉన్నారని, ఒకరు సుదర్శన చక్రాన్ని ధరించిన శ్రీకృష్ణుడు, మరొకరు చరఖాను తిప్పిన పూజ్యబాపూ అని చెప్పారు. వారి మార్గంలో భారత్ నిరంతరం శక్తివంతమవుతోందన్నారు. స్వచ్ఛత, స్వదేశీ మార్గంలో దూసుకువెళ్తున్నామని చెప్పారు. ప్రధాని అహ్మదాబాద్ పర్యటనలో రూ.5,400 కోట్ల విలువ చేసే రైల్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్, ఇంధనం, గ్రీన్ మెబిలిటీ, అర్బన్ డవలప్‌మెంట్ వంటి ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితం చేశారు.



# సొంత గూటికి చేరుకున్న తడిశెట్టి శ్రీనివాస్ కాంగ్రెస్‌లో తిరిగి చేరిక.

**నమస్తే హైదరాబాద్ :** పాలకుర్తి మండలంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇటీవల మరోసారి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తోడ్పడే సంఘటన చోటుచేసుకుంది.పాలకుర్తి మండలం దర్దపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు తడిశెట్టి శ్రీనివాస్ స్వగృహానికి చేరినట్టుగా భావించేలా కాంగ్రెస్‌లోకి తిరిగి చేరారు. కొద్ది రోజుల క్రితం మాజీ మంత్రి ఎర్రబెల్లి చెప్పిన మాయమాటలకు లోనై ఇతర పార్టీలో చేరినా, అక్కడ ఒక్కరోజు కూడా నిలవలేకపోయిన ఆయన, చివరికి హస్తం గుర్తే నిజమైన ప్రజా ఆశ్రయం అని గుర్తుచేసుకొని మళ్లీ సొంత గూటి అయిన కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సమక్షంలో తడిశెట్టి శ్రీనివాస్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం, ఎమ్మెల్యే అభివృద్ధి పట్ల కట్టుబాటు, ప్రజలతో అనుబంధం చూసి తాను తిరిగి కాంగ్రెస్‌లో చేరినట్లు శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఆయనకు ఆహ్వానం పలికారు.



# పెద్దవంగర మండల ప్రజల కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కొత్త బస్సు సర్వీస్ ప్రారంభం.







**నమస్తే హైదరాబాద్ :** పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజల రవాణా అవసరాలను తీర్చే దిశగా మరో అడుగు ముందుకు పడింది. పెద్దవంగర మండలం ఉప్పరిగూడెం గ్రామంలో, తొర్రురు నుండి ఉప్పరిగూడెం %-% పెద్దవంగర మీదుగా హైదరాబాద్ జగద్గిరి గుట్ట వరకు నూతన బస్సు సర్వీస్‌ను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు..ఈ బస్సు సర్వీస్ ప్రారంభం ద్వారా పెద్దవంగర, ఉప్పరిగూడెం గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు హైదరాబాద్ చేరుకోవడంలో, అలాగే దైనందిన రాకపోకల్లో సౌకర్యం కలుగుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.. ప్రజల అభ్యర్థన మేరకు బస్సు సర్వీస్ ఏర్పాటు చేయడంలో ప్రత్యేకంగా కృషి చేసినందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు

# కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కలిసి, దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలి: సామాజిక ఉద్యమనేత అట్లూరి విజయ్ కుమార్





**నమస్తే హైదరాబాద్ :** భారత జాతీయ దళిత క్రైస్తవ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు అట్లూరి విజయ్ కుమార్ నాయకత్వంలో జాతీయ గౌరవ అధ్యక్షులు కోలా ప్రసాదు గారి సహాయ సహకారాలతో దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టడం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అరుణ్ కుమార్ జాతీయ గౌరవ అధ్యక్షులు కోలాప్రసాద్ ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షులు గోదా జాన్ పాల్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుంచి సామాజిక ఉద్యమ నేత అట్లూరి విజయ్ కుమార్ దళిత క్రైస్తవులని ఎస్సీ హెూదా కల్పించాలని సుదీర్ఘ పోరాటం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పార్లమెంట్ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ నాయకులు శ్రీ రాహుల్ గాంధీ, బాబు జగజ్జీవన్ రావు గారి కుమార్తె మాజీ లోక్సభ స్పీకర్ మీరా కుమారి, మాజీ గవర్నర్ సుశీల్ కుమార్ షిండే జాతీయ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాజీ ఐఏఎస్ కొప్పుల రాజు వంటి పెద్ద పెద్ద జాతీయ నాయకులను కలసి దళిత క్రైస్తవులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు క్రైస్తవ హక్కులను కాలరాస్తున్న బిజెపి నాయకులు తిప్పికొట్టే ఒక దిశగా మేము పోరాటం చేస్తున్నాము అని, ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని కాపాడాలని అనేకమైన ఉద్యమాలు చేస్తూ ఉన్నాము అని జాతీయ నాయకులకు తెలియజేశామన్నారు అంతేకాదు జాతీయ స్థాయిలో కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసి క్రైస్తవ మనోభావాలను దెబ్బతీస్తున్న మోడీ మొండి వైఖరిని తిప్పికొట్టే దిశగా మేము చేస్తున్న ఈ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించమని కోరాము అన్నారు ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన కేంద్ర గవర్నమెంట్ దళితులు పట్ల దళిత క్రైస్తవుల పట్ల ఒక చలన భావాన్ని చూపిస్తున్నారు తప్ప దళితుల హక్కులను కాపాడలేకపోతున్నారని ఏళ్ల తరబడి వేతన పడుతున్నామన్నారు. సందర్భంగా న్యూఢిల్లీ పార్లమెంట్లో కేంద్ర సహాయ మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ నీ కలిసి మీ ద్వారా బిజెపి ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీకి జాతీయ హెూమ్ మినిస్టర్ అయిన అమిత్షా ఒంటి నాయకులు కి తెలియజేయవలసిందిగా మంత్రి వారిని అడగటం జరిగింది అన్నారు. అంతేకాదు ఇదేవిధంగా బిజెపి ప్రభుత్వం వైఖరి మార్చుకోకుండా దళితులు పట్ల దళిత క్రైస్తవుల పట్ల వివక్షతో ఉంటే రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ నరసరావుపేటలో పుట్టిన భారత జాతీయ దళిత క్రైస్తవ పోరం ఆధ్వర్యంలో అందరం కలిసికట్టుగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలు అందరం కలిసి నడుంబిగించి ఒక ఉవ్వెత్తు ఉద్యమాన్ని రూపొందించి ఎవరైతే దళిత క్రైస్తవుల పట్ల దళితుల పట్ల వివక్ష చూపిస్తున్న నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తే విధంగా బిజెపి నాయకులను వారి గ్రామాల్లో తిరగనీయకుండా అడ్డుకుంటామని పిలుపునిస్తున్నామని పై నాయకులు అన్నారు. మేము చేపడుతున్న ఈ ఉద్యమానికి సపోర్ట్ చేస్తున్న జాతీయ మాల మహానాడు, మరియు జాతీయ కాపు సంఘ నాయకులు, మరియు జాతీయ ఎంఆర్పిఎస్ నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలు కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# ముటుకూరు పాఠశాలలో 1988-1989 విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**నమస్తే హైదరాబాద్** పల్నాడు జిల్లా,దుర్గి మండల,ముటుకూరు గ్రామంలోని జడ్పీ హై స్కూల్ లో 1988-1989 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత కొలిశెట్టి నాగేశ్వరావు వహించారు.పూర్వ విద్యార్థులు తమ గురువులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.చదివిన పాఠశాల అభివృది కోసం ఏదో ఒకటి చేయాలి అనే సంకల్పంతో,గొనుగుంట్ల మస్తాన్ రావు,గోనుగుంట్ల సుబ్బారావు,తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం 10వ తరగతి లో ప్రథమ స్థానం సాధించే విద్యార్థికి పదివేలు రూపాయిలు బహుమతిగా అందజేస్తామని ప్రకటించారు.



# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ ఆగస్ట్ 25 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం(26.08.2025) ఘట్కేసర్ ఏఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 4:00 వరకు విద్యుతంత్రయ ప్రాంతాలు యమనం పేట్, ఇస్మాయిల్ ఖాన్ కూడా. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# గణేష్ మండపాల వద్ద పలు జాగ్రత్తలు తీసుకోవాలి -ఎస్సై సృజన్ కుమార్




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు ఎస్సై సృజన్ కుమార్ గణేష్ మండ పాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిర్వాహకులు మండపాల వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని మండల నిర్వాహకులు కమిటీ పేర్లను నమోదు చేసుకోవాలనీ నిమజ్జనం రోజున గణేష్ శోభయాత్రను ఎలాంటి అవాంఛనీయ సంఘన లు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ అన్నారు. అప్పుడే ప్రశాంతత వాతావరణం లో జరుపుకోవాలని చెరువుల దగ్గర చిన్న పిల్లలు రాకుండా పెద్దలు మాత్రమే జాగ్రత్తగా నిమజ్జనం చేయాలంటూ పలు సూచనలు చేశారు డీజే లకు ఎలాంటి పర్మిషన్ లేదని ఎవరైనా డిజె సౌండ్ బాక్సులు పెట్టినచో కేసులు నమోదు చేపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుల్ యాకూబ్ ,యాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ల పై ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన రైతులు



**ఘట్కేసర్, ఆగస్టు 25 (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతు సాధన సమితి ఆధ్వర్యంలో ఘట్కేసర్ శివ రెడ్డిగూడ హనుమాన్ టెంపుల్ నుండి కలెక్టరేట్ వరకు ట్రాక్టర్లతో ర్యాలీ తీసి నిరసన వ్యక్తం చేసిన ఉమ్మడి ఘట్కేసర్ మండల రైతులు, మరియు అఖిలపక్ష నాయకులు

కలెక్టరేట్లో ప్రజా వాణి నిర్వహిస్తున్న కలెక్టర్ రాధిక గుప్త ని కలిసి వినతిపత్రం అందజేసి తక్షణమే రుణమాఫీ అమలు చేయాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రైతు రుణమాఫీ సాధన సమితి కన్వీనర్ గౌరీ శంకర్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, కొమ్మిడి శోభా రెడ్డి, కొమ్మిడి మైపాల్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, కుమ్మిడి దామోదర్ రెడ్డి, అఖిలపక్ష నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ బాలస్వామి



**ఘట్కేసర్ ఆగస్టు 25 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బొక్కనుగూడ చౌరస్తా వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ బాలస్వామి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారు మరియు బైక్ నడిపే వారు తమ వెంట అన్ని వేళల బండి పేపర్లు ఫోన్ లో కానీ, పేపర్ రూపంలో ఉండేలా చూసుకోవాలి అన్నారు. బైక్ నడిపేవారు కంపల్సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రభాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం



**నమస్తే హైదరాబాద్ (సిద్దిపేట ):**శ్రీవాణీ స్కూల్ భారత్ నగర్ సిద్దిపేటలో సోమవారం రోజున వినాయక చవితి ముందస్తుగా విద్యార్థులు మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను తీసుకువచ్చి ప్రదర్శించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ సి.హెచ్ సత్యం మాట్లాడుతూ "పర్యావరణం పరిరక్షణ" అనే కాన్సెప్ట్‌ను విద్యార్థులకు పరిచయం చేశారు. కెమికల్ విగ్రహాలు వలన నీటి కాలుష్యం ఏర్పడుతుందని, పర్యావరణానికి హాని జరుగుతుందని ఉపాధ్యాయులు వివరించారు. మట్టి వినాయకులు మాత్రమే ఉపయోగించాలని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా పలు సూచనలు చేసిన పోలీసు అధికారులు!!



**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం గణేష్ ఉత్సవ కమిటీ వారితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్పీ రోహిత్ కుమార్, సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, హాజరై గణేష్ ఉత్సవ కమిటీల వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుడి విగ్రహాలు కొనుక్కొని మండపాలకు తీసుకొస్తుంటారు, విగ్రహాలు ట్రాక్టర్ లో తీసుకెళ్తున్నప్పుడు విగ్రహాల ఎత్తు వల్ల కొన్ని ప్రదేశాల్లో ఎలెక్ట్రికల్ వైర్స్ తగిలి, విగ్రహాలు తీసుకెళ్తున్న వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి.వినాయకుడి విగ్రహాల మండపాల దగ్గర నిర్వాహకులు సీరయల్ లైట్స్, డెకరేషన్స్ చేస్తుంటారు. కాబట్టి అక్కడ ఎలక్ట్రికల్ వైర్స్ కి ఇన్సులేషన్ డ్యామేజ్ కావడం కానీ , జాయింట్స్ వద్ద టేప్ సరిగా చుట్టక పోవడం వల్ల కానీ ప్రమాదాలు జరిగే అవకాశం వుంది. అలా ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలి.విగ్రహాల నిమజ్జనం ఊరేగింపు (శోభాయాత్ర) మార్గాలలో ఎలెక్ట్రికల్ లైన్స్ తక్కువ యెత్తు లో వుండి విగ్రహాలకు తగిలి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి.విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో నిర్వాహకులు టెంపరరీ లైటింగ్ అరేంజమెంట్స్ చేస్తూ ఉంటారు. అక్కడ యెటువంటి ఎలెక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.వినాయకుడి మండపాలకు టెంపరరీ ఎలెక్ట్రికల్ సర్వీసు కనక్షన్ మండప నిర్వాహకులు తీసుకునే విధంగా చూసుకోవాలి అని తెలిపారు.

# మైఖేల్ ఫారాడే కి ఘన నివాళి



**నమస్తే హైదరాబాద్ :** సుప్రసిద్ధ భౌతిక మరియు రసాయనిక శాస్త్రవేత్త మైఖేల్ ఫారాడే వర్ధంతి ఆగస్టు 25 సందర్భంగా పెదకూరపాడు జడ్పీ హైస్కూల్లో ఆయనకు ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన నివాళులు సోమవారం అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.వి రమణ మాట్లాడుతూ ఫారాడే డైనమో సృష్టికర్త అని ఒక బుక్కు బైండర్ గా పని చేస్తూ బైండింగ్ కి వచ్చిన పుస్తకాలను చదివి తాను స్వయంగా సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని ప్రయోగాలు చేస్తూ గొప్ప శాస్త్రవేత్తగా స్వయంకృషితో పైకి ఎదిగారని హెచ్ ఎం అన్నారు విద్యుత్ అయస్కాంత ప్రేరణ, విద్యుత్ విశ్లేషణ, సీతాకోక చిలుకవల, ఇవన్నీ ఆయన ఆవిష్కరణలే అని అన్నారు ఆయన గౌరవార్థం కెపాసిటీని (సామర్థ్యం) ఫారడే లలో తెలుపుతారన్నారు విద్యార్థులంతా శాస్త్రీయ అభిరుచులు వైఖరులు పెంపొందించుకొని యువ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఫారాడే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకునే విధంగా బోధించాలని తెలిపారు ఫారాడే పేరా సైన్స్ కొరకు కృషి చేసిన వారికి అవార్డులు ఇస్తారని హెచ్‌ఎం చెప్పారు

# శ్యామరాజుపురం చర్చికి 10 లక్షల గ్రాంట్ శాంక్షన్





**నమస్తే హైదరాబాద్ :** మాచర్ల నియోజకవర్గం,దుర్గి మండలం, శ్యామరాజుపురం గ్రామంలో మధ్యలో ఆగిపోయిన చర్చి పనులను,మౌలిక వసతులకు పునః ప్రారంభించిన మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీ యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ 2014-2019 తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు,రెండు కోట్ల రూపాయలతో శ్యామరాజుపురం గ్రామంలో సిసి రోడ్లు, త్రాగునీరు,సత్రం,వాటర్ ట్యాంకులు,పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసింది తెలుగుదేశం పార్టీ అలాగే ఈ చర్చి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు గ్రాంట్ తీసుకొచ్చానని,ఆ తర్వాత కొన్ని అనివార్య కారణాలవల్ల మనం కేటాయించిన నిధులు, కొంతమేరకు పనులు జరిగాయని,ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చొరవతో ఈ చర్చికి ?10 లక్షల గ్రాంట్ శాంక్షన్ చేశారని,ఇలాంటి మంచి వ్యక్తికి మన శ్యామరాజుపురం గ్రామస్తులు అందరూ అండగా ఉండాలని గ్రామస్తులను కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు పులి హోరి,బిజెపి నాయకులు వెలుదండి శ్రీనివాస్ ,క్లస్టర్ ఇంచార్జ్ యాగంటి నరేష్ , శ్యామరాజుపురం గ్రామ సర్పంచ్ తాటి రామారావు,బూత్ ఇంచార్జి బుజ్జి,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు డాన్ శీను, తిక్క కొండలు, దుబ్బాకల ప్రసాద్,బాదం బాయ్, దుర్గారావు,కొండలు, రమేష్,లచ్చయ,సీతయ్యా,గౌరీ,నాగేశ్వరావు,పిన్నంశెట్టి కృష్ణ , మరియు కూటమి నాయకులు,గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం ట్రైనర్లను అభినందించిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు!!

**నమస్తే హైదరాబాద్ :** రెండు రోజులు సికింద్రాబాద్ మినర్వా గ్రాండ్ నందు నిర్వహించబడిన ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ (టీటీడీ డబ్ల్యూ ఎస్) 233 బ్యాచ్ ఆఫ్లైన్ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావు 28 రోజుల ఆన్లైన్ మరియు రెండు రోజుల ఆఫ్ లైన్ శిక్షణ పూర్తి చేసుకుని మోటివేషనల్ స్పీకర్ మరియు ట్రైనర్లుగా మారిన అనంతపురం జిల్లా కు చెందిన 8 మంది ట్రైనర్లను సర్టిఫికెట్ మరియు బ్యాడ్జీలతో సత్కరించి అభినందించారు.ట్రైనింగ్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఒక నెల లోపల అధికారుల అనుమతితో 10 ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం,గోల్ సెట్టింగ్,టైమ్ మేనేజ్మెంట్,కెరీర్ గైడెన్స్,యాంటీ టొబాకో మరియు యాంటీ డ్రగ్స్,పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి, సోషల్ మీడియా అవేర్నెస్ ,

చదువు పట్ల ఆసక్తిగా ఉండటం మరియు హాబిట్ ఫార్మేషన్ వంటి అంశాలపై తరగతులు ఉచితంగా నిర్వహించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 233- టిటిడి డబ్ల్యూ ఎస్ కో- ఆర్డినేటర్ హెచ్.గురు ప్రసాద్ ఎంఈఓ 2,వి. లింగా నాయక్ ఎంఈఓ 2, ఆర్. భవాని శంకర్ ఎంఈఓ 2, ఈ .వెంకట రమేష్ ఎంఈఓ 2, %వా%.నిరంజన్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ పిఇ, పి. ఆంజనేయులు

ఎస్జీ టీచర్,కె. నాగరాజు ఎస్జి టీచర్ మరియు హైదరాబాద్ లోని ప్రముఖ విద్యా సంస్థ భారతీయ విద్యా భవన్ విద్యాశ్రమ్ ఎన్ ఐ ఆర్ డి పి ఆర్ క్యాంపస్ అధ్యాపకులుగా



పనిచేస్తున్న అనంతపురం జిల్లా వాసులు వి .నాగేంద్ర రెడ్డి హెచ్ ఓ డి మ్యాథ్స్ మరియు ఎస్.ప్రశాంత్ హెచ్ ఓ డి కంప్యూటర్ సైన్స్ లు పాల్గొన్నారు. వీరందరూ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం తరగతులను నిర్వహించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని పత్రికాముఖంగా తెలియజేశారు.

# అద్దంకి మెప్మాలో అసలేం జరుగుతుంది?




**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని మెప్మా లో ఏం జరుగుతుందనే విషయం అంతు పట్టకుండా ఉంది. గత ప్రభుత్వ హయాంలో జగనన్న మార్ట్ ను ఏర్పాటు చేశారు. ఒక్కో మహిళ నుంచి 150 రూపాయలు చొప్పున పెట్టుబడి గా 10 లక్షల కు పైగా కట్టించారు. తర్వాత మార్ట్ లో విభేదాలు కారణంగా అర్ధాంతరంగా మార్ట్ నిర్వహణను ఆపివేశారు. అప్పుడు గతంలో పనిచేసిన సీఎంఎంపై అభియోగాలు వచ్చి ఎంక్వయిరీ కూడా వేశారు. తర్వాత ఆ సిఎంఎం బదిలీపై వెళ్లారు. కానీ పొదుపు మహిళలకు ఇంతవరకు పెట్టుబడి నిధి అందలేదు. అయితే సరుకులకు సంబంధించి బిల్లులో కూడా తేడాలు ఉన్నాయని ఆరోపణలు ప్రస్తుతం వినిపిస్తున్నాయి. బయట షాపుల కంటే మార్ట్ నందు అధిక రెట్లకు విక్రయించారనే వార్తలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ప్రస్తుతం మార్ట్ వ్యవహారం పట్టణంలో చర్చనీయాంశంగా మారడంతో సరుకుల బిల్లుల దగ్గర నుంచి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని పలువురు రాజకీయ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సరుకులు బిల్లులు ఎవరి పేరు మీద ఇచ్చారు, ఎంత రేటుకి కొనుగోలు జరిగాయి అనే విషయం విచారణలో బయటకు రావాలని వారు కోరుతున్నారు.ఇదిలా ఉండగా ప్రస్తుతం ఇంచార్జ్ పిడి కూడా గత ఆరు నెలల నుంచి మెప్మా లో లోన్లు జరుగుతున్న తీరును పరిశీలించడం లేదని విమర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో బయటి జిల్లా మహిళలకు లోన్లు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని వీటిపై ఇంచార్జ్ పిడి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని వారు కోరుచున్నారు.

# మట్టి వినాయకుడినే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం గంగారావు

**నమస్తే హైదరాబాద్ :**మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం అని పెదకూరపాడు నియోజకవర్గ బెల్లంకొండ మండలం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు సోమవారం అన్నారు

వినాయక చవితి పండుగ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ మనం కేవలం మట్టి వినాయకుడినే పెట్టి పూజించాలని కోరారు. మట్టిలోంచే సకల ప్రాణులు, సంపదలు వచ్చాయని

మనం చాలాసార్లు మనం చాలాసార్లు చెప్పుకున్నామని తెలిపారు మట్టి వినాయకుని చేయాలంటే

చెరువుల నుంచి బంకమట్టిని సేకరించాలని ఇంటికో

గంపెడు మట్టి చెరువులో తీయడంవల్ల అందరూ

తమకు తెలియకుండానే తలో చెయ్యివేసి చెరువుల్లో

పూడిక తీసినట్టవుతుందని చెరువుల్ని ఇలా అందరం కలిసి బాగు చేసినట్టవుతుందని అన్నారు అసలు వినాయకుడు పుట్టిందిపార్వతీదేవిమేని నలుగు మట్టి నుంచే కదా, అందుకే ఆయన విగ్రహాన్ని మట్టితోనే చేయాలి, మట్టివినాయకునే పూజించాలి అప్పుడే మనకు భక్తి, ముక్తి, శక్తి కలుగుతుందని చెప్పారు మట్టి వినాయకుడినిపూజించడం అంటే మన ప్రకృతిని పూజించడంతో సమానమని మనకు జీవాన్ని జీవితాన్ని మనుగడని ఇస్తున్న ప్రకృతిని పూజించే అవకాశం మనకు వినాయకచవితి ద్వారా లభిస్తోందనిఅలాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకుని మట్టి వినాయకుడినే పూజించాలన్నారు.వినాయకచవితి పండగ అంటేనే ప్రకృతితో ముడిపడి ఉంటుందని చెప్పారు మట్టి వినాయకుడినిమాత్రమే పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు మనవంతు బాధ్యతను నిర్వర్తించినట్టు అవుతుందని తెలిపారు వినాయకుడి బొమ్మని మట్టితోనే చేయాలని శాస్త్రం చెబుతుందని అయితే ఈ మధ్యకాలంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తోనే వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ అంటే దాదాపు అది విష పదార్థంతోనే సమానమని మనకు అన్నీ ఇస్తున్న మట్టిని పూజించడం మానేసి విష పదార్థాన్ని పూజించడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ఆలోచన



చేయాలని తెలిపారు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కారణంగా వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ప్లాస్టర్ ఆఫ్‌ప్యారిస్తో చేసిన వినాయకుడిని నిమజ్జనం చేసే నీళ్ళు పూర్తిగా కలుషితమైపోతాయని, దానివలనప్రజలు అనారోగ్య బారిన పడే అవకాశం ఉన్నందున, మట్టి వినాయకుడిని పూజించడం మనకీమంచిదని పర్యావరణానికీ ఇంకా మంచిదని పర్యావరణాన్ని ప్రేమించే వినాయకుడు కూడా తనను

మట్టితో చేసి పూజించే వారినే ఇష్టపడతాడని మీరందరూ ఈ పండుగకు మట్టి వినాయకులకే ప్రాధాన్యతనిచ్చి పూజించాలని గంగారావు కోరారు

# రేషన్ కార్డు పేదల జీవితానికి సంజీవని

## - కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి






**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు జీవనాధారంగా నిలిచే రేషన్ కార్డు పేదల జీవితానికి సంజీవని వంటిదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. పట్టణం లో 6వ వార్డులోని కొనదిన్నె గిరిజన కాలనీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలు ఇళ్లకు వెళ్లి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు అనేది పేదల జీవనంలో ఒక కీలక ఆధారమని, ఈ కార్డు ద్వారా బియ్యం మాత్రమే కాకుండా, పెన్షన్లు, విద్యార్థులకు తల్లి వందనం, రైతు భరోసా, అన్నదాత సుఖీభవ, గృహ నిర్మాణ పథకాలు ప్రజలకు చేరుతున్నాయన్నారు. కాబట్టి ఇది నిజంగా పేదల జీవన సాఫల్యానికి ఒక సంజీవని అని అన్నారు. కావలి నియోజకవర్గం లో దాదాపు 87,000 పైచిలుకు రేషన్ కార్డులు ఈరోజు ఇంటింటికీ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు పుస్తకరూపంలో ఉన్న రేషన్ కార్డులు సులభంగా దెబ్బతింటుండటంతో, ఇప్పుడు ఆధునిక టెక్నాలజీతో స్మార్ట్ కార్డుల రూపంలో అందజేస్తున్నట్లు వివరించారు. కొత్తగా మంజూరైన కార్డుల ద్వారానే సెప్టెంబర్ నెల నుంచి బియ్యం, కిరాణా వస్తువులు, ఇతర సివిల్ సప్లైస్ సరఫరాలు అందించబడతాయని తెలిపారు. మార్కెట్లో 55%-%60 రూపాయలు కిలోగా లభించే సన్న బియ్యాన్ని రూపాయికే ప్రభుత్వం అందజేస్తోందని ఆయన తెలిపారు. దీంతో పేదవారి ఇంట్లో మూడు పూటలా అన్నం అందుబాటులో ఉంటుందని, ఇది నిజంగా పేదల పండుగ అని అన్నారు. ఎవరైనా రేషన్ కార్డు పొందకపోతే వారు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని, అదేవిధంగా ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ ద్వారా కూడా ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు. నిజంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కార్డు అందేలా చూసుకుంటామని, కావలిలో ఎవరూ కార్డు లేకుండా మిగలరని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లు నివాసయోగ్యంగా లేక పేదలు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కొత్త విధానంలో ఇళ్లు కట్టిస్తుందని, మార్చి నాటికి అర్హులైన వారందరికీ గృహాలు కేటాయిస్తామన్నారు. కొత్త కాలనీలు ఏర్పాటు చేసి పిచుకల గూడుల్లా కాకుండా నివసించడానికి అనువుగా ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి పథకం మహిళలకే చంద్రబాబు అందిస్తున్నారని, సంజీవని లాంటి రేషన్ స్మార్ట్ కార్డులు అందిస్తున్న అభివృద్ధి ప్రధాత చంద్రబాబు నాయుడుకి కావలి ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, సిఎస్ డిటి విజయమ్మ, ఏఎస్వో రవి, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పోట్లూరి శ్రీనివాసులు, యేగూరి చంద్రశేఖర్, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయం దివ్వెల శ్రీనివాసరావు




**నమస్తే హైదరాబాద్ :** ఈ సంవత్సరం జరుపుకొనే వినాయక మండపాలకు మరియు దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసుకొనే మండపాలకు కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో ఉచిత విద్యుత్ సరఫరా అందించాలి అని తీసుకున్న నిర్ణయం హర్షణీయం దివ్వెల శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు, సత్తెనపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ. సోమవారం పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని దివ్వెల శ్రీనివాసరావు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి సనాతన ధర్మం పరిరక్షణకు పెద్ద పీట వేసింది అని అన్నారు.గత ప్రభుత్వం అవలంబించిన హిందూ వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకడమే కాక అనేక దేవాలయాల్లో దైవ దర్శనం మరియు అక్కడ భక్తులకు అందుతున్న ప్రసాదాల నాణ్యతపై ప్రత్యేక దృషి సారించి,అనేక విధాలుగా దేవాలయాల్లో పనిచేస్తున్న వారికి ప్రత్యేక సదుపాయాలు అందిస్తున్నాయని అన్నారు.ఏది ఏమైనప్పటికీ ఈ సంవత్సరంలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు మరియు దసరా సందర్భంగా ఏర్పాటు చేసుకొనే మండపాలకు కూటమి ప్రభుత్వం విద్యుత్ ను పూర్తిగా ఉచితంగా అందించాలని తీసుకొన్న నిర్ణయం పట్ల ఆంధ్రప్రదేశ్ లో యావత్తు హిందూ సమాజం హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.దీనికి ప్రభుత్వం సుమారు 25 కోట్ల రూపాయల మేరకు అదనపు భారం పడుతుందని అయినప్పటికీ మన సనాతన ధర్మం ను ప్రోత్సహించాలి అని ఇలా 15,000 మండపాలు ఏర్పాటు చేయటం జరుగుతుంది అని దానివలన అనేకమందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అని అన్నారు.దీనికి సహకారాన్ని అందించిన కూటమి నాయకులకు దివ్వెల శ్రీనివాసరావు హృదయ పూర్వక ధన్యవాదాలు

## ఆయిల్ పామ్ సాగు పై రైతు అవగాహన కార్యక్రమం

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని కొండముడుసు పాలెం రైతు సేవా కేంద్రం లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం - ఉద్యాన శాఖ, అమ్మా ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతు అవగాహన కార్యక్రమ%శీ% మంగళవారం జరిగి%శీ%ది . ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి జ్యోతి అమ్మా ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ సి ఇ %శీ% రంగనాయకులు , కె వి కె ఎస్ఎంఎస్ వివేక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రంగనాయకులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్కల ఎంపిక , సాగు విధానం గురించి వివరించారు అదేవిధంగా మొక్కలు నాటిన దగ్గర నుండి ఆయిల్ పామ్ గెలలు కొనుగోలు వరకు కంపెనీ నే బాధ్యత తీసుకుంటుందని వివరించారు , ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు కొరకు అమ్మా ప్లాంటేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ కందుకూరు సబ్ డివిజన్ ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు .ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు కి ప్రభుత్వం వారు రాయితీ కింద హెక్టారుకు మొక్కల కొనుగోలు కొరకు 27599 రూపాయలు మరియు మెయింటెన్స్, ఇంటర్ క్రాప్ కొరకు 5250 రూపాయలను మొదటి సంవత్సరం ఇస్తున్నామని చెప్పారు. ఉపయోగించుకోవాలని తెలియచేశారు , 4 సంవత్సరాలకి కలిపి 69599రూపాయలు




రాయితీ చెల్లించడం జరుగుతుందని తెలియచేశారు , అదే విధంగా రైతులు కూడా 20 ఎకరాలు వరకు ఆయిల్ పామ్ సాగు కు ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ%శీ% లో కె వి కె ఎస్ ఎం ఎస్ వివేక్, రైతులు గ్రామ ఉద్యాన సహాయకులు రామస్వామి , వేణు, ఝాన్సీవెంకట్రావు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాజిల్లా ఫెన్సింగ్ జట్ల ఎంపికలు

**నమస్తే హైదరాబాద్ :** వీర్లపాడు మండలం పొన్నవరంలోని ఏకత్వ పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం ఘనంగా కృష్ణాజిల్లా ఫెన్సింగ్ అండర్ 17 బాల బాలికల జట్ల ఎంపికలు నిర్వహించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ విజయ్ కుమార్ గోగులమూడి తెలిపారు. ఈ ఎంపికలకు ఉమ్మడి కృష్ణా జిల్లా నుండి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారని అన్నారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు వెస్ట్ గోదావరి జిల్లాలోని భీమవరంలో గల వెస్ట్ బెర్రీస్ పాఠశాలలో ఆగస్టు 29, 30 తేదీలలో జరగబోయే రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు. ముందుగా ఈ ఎంపికలను కృష్ణాజిల్లా డిఎస్పి పుప్పాల మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రామాణాలతో కూడిన విద్యను క్రీడా సదుపాయాలను అందిస్తున్న పాఠశాల మేనేజ్మెంట్ ని ఎంతగానో అభినందించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు ఆటపాటలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. చదువుని, క్రీడలను, సాంస్కృతిక కళలను సమతుల్యంగా పాటిస్తూ అన్ని రంగాలలో ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ అమరనేని మనోజ్, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## సగం డైరీ పాల ఉత్పత్తిదారుల బోనస్ పంపిణీ



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలం కేంద్రంలోని పెదకూరపాడు లో సంఘం డైరీ పాల ఉత్పత్తిదారుల బోనస్ పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘం డైరీ డైరెక్టర్ ఓలివేటి ధర్మారావు పెదకూరపాడు సంఘం డైరీ అధ్యక్షులు గుండపనేని భాష గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య మాజీ మండల అధ్యక్షు లు బెల్లంకొండ రాంగోపాల్రావు జిల్లా ప్రధాన కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ పార్లమెంట్ తెలుగు రైతు విభాగం నాయకులు భాష్యం ఆంజనేయులు టిడిపి సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ హంద్ర ప్రసాద్ మరియు నాయకులు పాల్గొన్నారు

# కలెక్టర్ వినతి



**నమస్తే హైదరాబాద్ :**, నల్గొండ జిల్లా కేంద్రంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు, నాంపల్లి మండలం, గ్రామం గానుగుపల్లి, నలగొండ జిల్లా. మేకల బలరాం తండ్రి కోటయ్య వినతి పత్రం అందజేశారు నా భార్య అయిన మేకల మంగమ్మ పేరు మీద గానుగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినవి ఉత్తర్వుల నెంబరు 1173 ఇందిరమ్మ ఇండ్లు2025/418 ముగ్గు పోసేటప్పుడు సెక్రెటరీ ఫోటో క్యాప్చర్ తీసుకున్నారు పీఎం ఆవాస్ యోజన కింద ఫోటో క్యాప్చర్ అయినది నేను బేస్మెంట్ లెవెల్ పూర్తి చేశాను. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన తర్వాత సెక్రెటరీ ఫోటో క్యాప్చర్ చేస్తుంటే కావడం లేదు అందుకు కారణం ఆధార్ కార్డు నా భార్య తీసి నా యొక్క ఆధార్ కార్డు పెట్టారు కావున సాంకేతిక కారణాల వలన సరిదిద్ది నాకు ఇందిరమ్మ ఇల్లు బేస్ మెంట్ డబ్బులు ఇప్పించగలరని కోరారు

## లోకేష్ గారు.. మెగా డీఎస్సీ నియామకాలు అభినందనీయం భాను



**నమస్తే హైదరాబాద్ :** చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ, మెగా డీఎస్సీని నిర్వహించి యువతకు, నిరుద్యోగులకు 16 వేలకు పైగా పోస్ట్ లతో అవకాశం అందించటం ఖచ్చితంగా అభినందనీయమని ఎన్నారై టిడిపి సమన్వయకర్త మాగులూరి ఫౌండేషన్ అధినేత మాగులూరి భాను ప్రకాష్ అన్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన యువ ఉపాధ్యాయులతో, సమకాలీన, విప్లవాత్మక నిర్ణయాలతో విద్యా రంగాన్ని సంస్కరించే దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు.. విద్యారంగంలో దేశంలోనే తొలి స్థానంలో రాష్ట్రాన్ని నిలుపుతాయని చెప్పారు ముఖ్యంగా వయస్సు మినహాయింపు విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు, దివ్యాంగులకు అండగా నిలవడం కూడా వారికి అదనపు అవకాశం అందించిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని అన్నారు నేడు రాష్ట్రంలో కావాల్సింది స్కూల్ బిల్డింగ్లు, ఆర్భాటం, రంగులు కాదు.. కావాల్సింది నాణ్యత.. ఉన్నత విద్యా ప్రమాణాలు.. యువత భవిత.. స్టూడెంట్ టీచర్ నిష్పత్తి.. ఇవీ ముఖ్యం.. కానీ గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు రంగులకే తగలేసి ఉపాధ్యాయులను మద్యం షాపుల వద్ద విధుల్లో నిలబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు అడుగంటిన గ్రామీణ విద్యా విధానం.. బలహీన వర్గాల విద్యార్థులకు శాపమని తెలిపారు తప్పకుండా విద్యారంగంలో సమూల మార్పులతో, ఉన్నత ప్రమాణాల నాణ్యమైన విద్య నందించే కఠిన నిర్ణయాలు తీసుకోనైనా గ్రామీణ పేద కుటుంబాల విద్యార్థులను ఉన్నత విద్యావంతులు చేయాలి అన్నారు

### దాతల సహాయంతో పేదలకు భోజనం అందిస్తున్న దివ్వెల శ్రీనివాసరావు :

**నమస్తే హైదరాబాద్ :** భరతమాత అన్నప్రసాద వితరణ పథకం ద్వారా నిరుపేదలు ఉండే కాలనీలు ఎంచుకొని సుదీర్ఘ కాలంగా దాతల సహకారంతో సేవలు అందిస్తున్న దివ్వెల శ్రీనివాసరావు అభినందనీయులు,723 వ రోజు సత్తనపల్లి పట్టణంలోని యానాది కాలనీలో 121 మందికి ఉచితంగా భోజనం అందించారు బాలనాగు సుబ్బారావు పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పట్టణంలోని యానాది కాలనీలో 723 వ రోజు భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో లిసత్తెనపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి కటకం నరసింహారావు (బాబు) కుమార్డు కటకం రమణ జన్మదిన సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో 121 మందికి వారి చేతులమీదుగా భోజనం అందించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈనాటి దాతలకు మరియు వారి కుటుంబ సభ్యులకు మరియు ఈనాటి కార్యక్రమంలో సేవలు అందించిన దమ్మాలపాటి అందించిన ఓగిబోయిన కొండలు కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సినిమా



## సంధ్య థియేటర్ తొక్కిసలాట.. శ్రీతేజ్‌కు మిషన్ వాత్సల్య స్కీమ్.

పుష్ప- 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా గతేడాది డిసెంబర్ 4న సంధ్ థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. సుమారు 4 నెలల పాటు ఈ ఆస్పత్రిలోనే ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించారు. ఈ సమయంలో హీరో అల్లు అర్జున్, నిర్మాత అల్లు అరవింద్, డైరెక్టర్ సుకుమార్, మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలతో పాటు పలువురు సినీ ప్రముఖులు పిల్లాడి మెడికల్ ట్రీట్మెంట్ కోసం ఆర్థిక సహాయం చేశారు. శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితి కాస్త మెరుగుపడడంతో ఈ ఏడాది ఏప్రిల్ లో పిల్లాడిని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం శ్రీతేజ్ క్రమంగా కోలుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇంటి దగ్గరే అతనికి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే శ్రీతేజ్ కు తెలంగాణ ప్రభుత్వం కూడా అండగా నిలవనుంది. మిషన్ వాత్సల్య పథకం ద్వారా బాధిత కుటుంబానికి మరింత భరోసా ఇచ్చేందుకు సిద్ధమైంది.

ఈ మిషన్ వాత్సల్య పథకం కింద శ్రీతేజ సోదరికి ప్రతి నెల రూ.4,000 చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. బాలికకు 18 సంవత్సరాలు నిండేంత వరకు నెలనెలా ఆర్థికసాయం అందుతుంది. మూడు నెలల క్రితం నుంచే ఈ పథకాన్ని ప్రారంభించగా, మొత్తం 12 వేల రూపాయిలు శ్రీతేజ్ తండ్రి భాస్కర్ ఖాతాలో జమ చేసినట్లు తెలుస్తోంది. ఇకపై కూడా నెలనెలా రూ.4 వేల ఆర్థిక సాయం తండ్రి ఖాతాలో జమ కానున్నాయి. ఇక శ్రీతేజ్ విషయానికి వస్తే.. ఈ పిల్లాడికి ఇంకా ట్రీట్ మెంట్ జరుగుతూనే ఉంది. ప్రస్తుతం అడ్వాన్స్ టెక్నాలజీ సాయంతో శ్రీతేజ్ కు ఫిజియోథెరఫీ ట్రీట్ మెంట్ అందిస్తున్నారు. గతంతో పోలిస్తే పిల్లాడి పరిస్థితి మెరుగు పడినా, పూర్తిగా కోలుకునేందుకు చాలా రోజులు పడుతుందని డాక్టర్లు చెబుతున్నారు.ఏంటీ మిషన్ వాత్సల్య?

అనాథలు, వివిధ కారణాలతో ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నా పిల్లలకు అండగా నిలవడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. కరోనా కాలంలో కేంద్రం ప్రభుత్వం రాష్ట్రాల సహకారంతో 2021లో ఈ పథకాన్ని ప్రారంభించింది. కేంద్రం 60, ఆయా రాష్ట్రాలు 40 శాతం నిధులు అందిస్తాయి. ఈ పథకంలో భాగంగా ఎంపిక చేసిన చిన్నారులకు నెలకు రూ.4,000 చొప్పున 18 ఏళ్ళు వచ్చేవరకు ఆర్థిక సాయం అందిస్తారు. ఇప్పుడు శ్రీతేజ్ కు కూడా ఇదే పథకంవర్తించింది.





## కలబంద వాడే ముందు జాగ్రత్త.. ఈ లక్షణాలు ఉంటే అస్సలు వాడకూడదు..!

కలబంద వాడకం ఎవరికి మంచిది కాదు..? చాలా మంది కలబంద జెల్ ఆరోగ్యానికి మంచిదని భావించి ముఖానికి లేదా శరీరానికి వాడుతుంటారు. కానీ కొన్ని రకాల చర్మాలకు ఇది అస్సలు సరిపోదు. కొందరికి ఇది హాని కూడా చేయవచ్చు. ఈ విషయంపై పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

ఎవరు వాడకూడదు..?

సున్నితమైన చర్మం ఉన్నవారు.. మీ చర్మం చాలా సున్నితంగా ఉంటే కలబంద వాడకంలో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే.. దీనిలోని కొన్ని పదార్థాలు దురద, ఎర్రబారడం, మంట లేదా దద్దుర్లు కలిగించవచ్చు. కాబట్టి ముఖానికి వాడే ముందు చేతికి కొద్దిగా రాసి 24 గంటలు ఆగాలి. ఎటువంటి సమస్య రాకపోతేనే వాడాలి.

పొడి చర్మం ఉన్నవారు.. పొడి చర్మం ఉన్నవారు కలబందను నేరుగా వాడకపోవడం మంచిది. ఇది మీ చర్మంలో ఉన్న సహజ తేమను తొలగించి మరింత పొడిగా చేస్తుంది. ఒకవేళ వాడాలని అనుకుంటే కొద్దిగా కొబ్బరి నూనె లేదా ఏదైనా మాయిశ్చరైజర్‌తో కలిపి వాడాలి.

మొటిమలు ఉన్నవారు.. ఇప్పటికే ముఖంపై మొటిమలు ఉంటే కలబంద వాడకం వల్ల అవి ఇంకా పెరగవచ్చు. కాబట్టి మొటిమల సమస్య ఉన్నవారు సొంతంగా కలబందను వాడకుండా డాక్టర్ లేదా చర్మ నిపుణుల సలహా తీసుకోవాలి.

గాయాలు, ఇన్ఫెక్షన్లు ఉన్నవారు.. మీ చర్మంపై కట్ అయిన గాయాలు, కాలిన గాయాలు లేదా ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు కలబందను వాడకూడదు. ఇది గాయాన్ని మరింత ఇబ్బంది పెట్టడమే కాకుండా ఇన్ఫెక్షన్ పెరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. గాయం పూర్తిగా తగ్గిన తర్వాతే వాడాలి.

మీకు సాధారణ చర్మం ఉంటే కలబంద వాడకం సురక్షితమే. కానీ పైన చెప్పిన సమస్యలలో ఏదైనా మీకు ఉంటే దానిని వాడకపోవడం మంచిది.



## ఈ చైనా పండు తింటే మీ ఆరోగ్యానికి ఢోకా ఉండదంట.

కివి పండులో ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలతో పాటు.. ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. చైనాలో పుట్టిన కివి పండు రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో న్యూజిలాండ్‌కు ఎగుమతి చేయబడింది. తరువాత, ఇది ఆస్ట్రేలియా, అమెరికా, బ్రిటన్‌తో సహా అనేక దేశాలకు ఎగుమతి చేయబడింది. అప్పటి నుండి, ఇది బాగా ప్రజాదరణ పొందింది. కోడి గుడ్ల ఆకారంలో ఉండే కివి పండ్లు రుచికరంగా ఉంటాయి. కొద్దిగా తీయగా.. పుల్లగా ఉంటాయి.. అందుకే.. ఈ పండును అందరూ ఇష్టపడతారు.. దీనిలో పోషకాలతోపాటు ఔషధ గుణాలు సమృద్ధిగా ఉన్నాయని.. అందుకే.. వీటిని తినాలని పేర్కొంటున్నారు డైటీషియన్లు..

కివిని రోజూ తినడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కివిలో ఫైబర్, విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ కె, ఫోలేట్, పొటాషియం, ఫాస్పరస్ %-% మెగ్నీషియం వంటి పోషకాలు.. ప్రయోజనకరమైన రసాయనాలు ఉంటాయి.

కివి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు..

జీర్ణక్రియ మెరుగుపడుతుంది: కివిలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. కివిలో ప్రీబయోటిక్స్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్రేగులలో మంచి బ్యాక్టీరియా మొత్తాన్ని పెంచుతాయి.. ఇది గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచడానికి %-% రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి మంచి బ్యాక్టీరియా అవసరం. ఇది ఆమ్లత్వం, గ్యాస్ సమస్యలు, గుండెల్లో మంట వంటి జీర్ణ రుగ్మతలను నయం చేయడంలో సహాయపడుతుంది.

రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది: ఒక కివిలో నారింజ పండ్ల మాదిరిగానే విటమిన్ సి ఉంటుంది. అందువల్ల, రోగనిరోధక శక్తిని పెంచుకోవాలనుకునే వారు కివి తినవచ్చు. శరీరం ఇనుమును గ్రహించడానికి విటమిన్ సి అవసరం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తిలో పాత్ర పోషిస్తుంది. ఇది శరీరంలోని ప్రతి అవయవానికి ఆక్సిజన్‌ను తీసుకెళ్లడంలో సహాయపడుతుంది. ఇది కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది.. చర్మాన్ని యవ్వనంగా, ముడతలు లేకుండా ఉంచుతుంది.

గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది: ఒక కివి పండులో 7% విటమిన్ %జు% ఉంటుంది. ఇది ఒక వ్యక్తికి ఒక రోజులో అవసరమైన విటమిన్ %జు% మొత్తం.

## జరిగింది వేరు.. జెర్సీలో ఉంది వేరు.

కేరళ క్రికెట్ లీగ్ 2025లో భారత క్రికెట్ స్టార్ సంజు శాంసన్ మళ్లీ వార్తల్లో నిలిచాడు. ఆగస్టు 25న తిరువనంతపురంలోని గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో కొచ్చి బ్లూ టైగర్స్ తరపున ఆడుతూ మెరుపు ఇన్నింగ్స్ ఆడి, సెంచరీ సాధించాడు. అతని జట్టు కూడా చివరి బంతికి విజయం సాధించింది. అయితే, ఈ మ్యాచ్‌లో అభిమానుల దృష్టి సంజు జెర్సీపై పడింది. అతని జెర్సీపై ధోని అనే పేరు ఉండటం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. అసలు ఎందుకు ఆ పేరు అతని జెర్సీపై ఉందో వివరంగా తెలుసుకుందాం.

సంజు శాంసన్ కేరళలో అతిపెద్ద క్రికెట్ స్టార్‌గా గుర్తింపు పొందాడు. కేసీఎల్ 2025 వేలంలో అతన్ని కొచ్చి బ్లూ టైగర్స్ జట్టు రూ. 26.75 లక్షలకు రికార్డు ధరకు కొనుగోలు చేసింది. ఈ లీగ్‌లో అతను అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. సంజు ఈ టోర్నమెంట్‌లో తన అన్న శైలీ శాంసన్ సారథ్యం వహిస్తున్న జట్టుకు కీలక ఆటగాడిగా ఉన్నాడు. ఈ సెంచరీ ఇన్నింగ్స్ అతను ఏరీస్ కొల్లం నావిక్‌పై ఆడాడు. ఈ మ్యాచ్‌ను 11 వేల మందికి పైగా అభిమానులు చూశారు. ఈ మ్యాచ్‌లో సంజు 51 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్లతో 121 పరుగులు చేసి సెంచరీ కొట్టాడు.

ఈ మ్యాచ్ సందర్భంగా అతని బ్యాటింగ్‌తో పాటు, అతని జెర్సీపై ఉన్న ధోని పేరు గురించి కూడా పెద్ద చర్చ జరిగింది. చాలామంది ఇది ఎంఎస్ ధోనితో సంబంధం ఉన్నదా అని ప్రశ్నించారు. నిజానికి, ధోని అనే పేరు కొచ్చి బ్లూ టైగర్స్ జెర్సీపై స్పాన్సర్ లోగోగా ఉంది. ఇది ధోని యాప్ లోగో. ఈ యాప్ ఈ జట్టుకు అధికారిక స్పాన్సర్. అందుకే జట్టులోని ఆటగాళ్లందరి జెర్సీలపైనా ఈ లోగో కనిపిస్తుంది.

ఏమిటి ఈ ధోని యాప్?

ధోని యాప్ క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోని చేత ప్రారంభించబడిన ఒక ఫ్యాన్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫారమ్. ధోని తన జీవితంలోని ముఖ్యమైన క్షణాలను అభిమానులతో పంచుకోవడానికి ఈ యాప్‌ను రూపొందించారు. ఇది సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ లాగే పనిచేస్తుంది. గూగుల్ ప్లే స్టోర్, యాప్ స్టోర్‌లో ఈ యాప్ ఉచితంగా లభిస్తుంది.




## సహారా నుండి బైజూస్ వరకు.. టీమిండియా జెర్సీపై లోగో వేస్తే.

చాలా ఏళ్లుగా ఎన్నో పెద్ద కంపెనీలు భారత క్రికెట్ జట్టుకు స్పాన్సర్ చేయడానికి భారీగా డబ్బు ఖర్చు చేశాయి. ఈ స్పాన్సర్షిప్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు వస్తుంది. కానీ, విచిత్రంగా ఈ స్పాన్సర్‌షిప్ ఒప్పందం కుదుర్చుకున్న చాలా కంపెనీలు తరువాత పెద్ద సమస్యలను ఎదుర్కొన్నాయి. దీనితో భారత క్రికెట్ స్పాన్సర్లకు ఏదైనా శాపం తగిలిందా? అనే సందేహం చాలామందిలో మొదలైంది.

విల్స్భారత జట్టుకు మొదటి ప్రధాన స్పాన్సర్‌గా విల్స్ అనే సిగరెట్ బ్రాండ్ నిలిచింది. 1996 ప్రపంచ కప్‌లో భారత జెర్సీపై విల్స్ లోగో కనిపించింది. ఈ బ్రాండ్‌కు అప్పట్లో చాలా పేరు వచ్చింది. అయితే, ప్రభుత్వం పొగాకు ప్రకటనలను నిషేధించడంతో, విల్స్ తన స్పాన్సర్‌షిప్‌ను రద్దు చేసుకోవాల్సి వచ్చింది.

సహారాజిసహారా 2001లో ప్రధాన స్పాన్సర్‌గా వచ్చి 2013 వరకు కొనసాగింది. ఈ సంస్థ అనేక వ్యాపారాల్లో ఉండేది. కానీ, భారీ ఆర్థిక మోసాల కారణంగా ఆ సంస్థ పతనం అయింది. తరువాత, సుప్రీంకోర్టు సహారా 3 కోట్ల మంది పెట్టుబడిదారులకు డబ్బు తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. ఇక్కడ స్పాన్సర్‌షిప్ కంటే మోసాలే వారి పతనానికి ప్రధాన కారణమయ్యాయి.

స్టార్ టీవీసహారా తర్వాత స్టార్ ఇండియా జట్టు స్పాన్సర్‌గా మారింది. వారికి మ్యాచ్‌ల ప్రసార హక్కులు కూడా ఉండడంతో, వారికి చాలా ఎక్కువ అధికారం వచ్చిందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. చివరికి, డిస్నీ కంపెనీ స్టార్‌ను స్వాధీనం చేసుకోవడం, అలాగే జియో వంటి కొత్త స్ట్రీమింగ్ సర్వీసుల వల్ల లాభాలు తగ్గడంతో స్టార్ కూడా స్పాన్సర్‌షిప్‌ను వదిలిపెట్టింది.

ఒప్పో, బైజూస్2017లో చైనా ఫోన్ కంపెనీ ఒప్పో స్పాన్సర్‌షిప్ తీసుకుంది. అయితే, భారత్-చైనా సరిహద్దు ఉద్రిక్తతలు పెరగడం, గాల్వాన్ ఘర్షణల కారణంగా భారత ప్రభుత్వం చైనా కంపెనీల భాగస్వామ్యాన్ని తగ్గించింది. దీంతో ఒప్పో తొందరగానే ఒప్పందాన్ని రద్దు చేసుకుంది.

ఆ తర్వాత ఎడ్యు-టెక్ సంస్థ బైజూస్ భారీగా 55 మిలియన్ డాలర్ల ఒప్పందంతో వచ్చింది. కానీ, ఆ సంస్థ కూడా ఆర్థిక నష్టాలు, ఉద్యోగుల తొలగింపులు, అనవసర ఖర్చుల (లియోనెల్ మెస్సీని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వంటివి) వల్ల ఇబ్బందులు పడింది. చివరికి వారు కూడా భారత క్రికెట్‌తో సంబంధాలను తెంచుకున్నారు.

డ్రీమ్11 డ్రీమ్11 2023లో స్పాన్సర్‌గా వచ్చింది. కానీ, వారికి కూడా ఒక పెద్ద సవాల్ ఎదురైంది. భారత ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌పై 28 శాతం పన్ను విధించింది. దీనితో ఫాంటసీ స్పోర్ట్స్ పరిశ్రమ పెద్ద దెబ్బ తింది. ఇప్పుడు డ్రీమ్11 కూడా స్పాన్సర్‌షిప్‌ను రద్దు చేసుకునే ఆలోచనలో ఉంది.

నిజంగా ఇది శాపమేనా?మొదట చూస్తే, భారత క్రికెట్ జట్టుకు స్పాన్సర్ చేయడం వల్ల కంపెనీలు సమస్యల్లో పడుతున్నట్లు అనిపిస్తుంది. కానీ, ప్రతి కంపెనీకి దాని సొంత సమస్యలు ఉన్నాయి. కొన్ని చట్టాలను ఉల్లంఘించాయి, కొన్ని రిస్క్‌తో కూడిన వ్యాపార నిర్ణయాలు తీసుకున్నాయి. మరికొన్ని ప్రపంచ రాజకీయాల వల్ల దెబ్బతిన్నాయి. ఈ సమస్యలన్నింటిలో భారత క్రికెట్ స్పాన్సర్‌షిప్ కేవలం ఒక భాగం మాత్రమే.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..